సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా, రాష్ట్ర అభివృద్ధి ఆశయంగా,
ప్రజల సంక్షేమం లక్ష్యంగా దినదిన ప్రవర్ధమానంగా
18వ వసంతంలోకి దూసుకెళుతున్న
ప్రజల మానస పుత్రిక నేటి దిన పత్రిక సూర్య
యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

నెల్లూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్
రిజిస్టర్డ్ నెం.149/80.
డోర్.నెం. 3/377, లక్ష్మీపురం, నెల్లూరు.



నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 26 ఆగస్టు 2024 | పేజీలు 8


## పేరుకే ఆన్‌లైన్ అన్నీ పెండింగే!




ఇదీ నెల్లూరు రవాణశాఖ కార్యాలయంలో పరిస్థితి

- రవాణ శాఖలో.. పేరుకుపోతున్న దరఖాస్తులు
- సమాధానం చెప్పేవారు కరువు
- ఏజెంట్లకు దర్జాగా పనులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

గతంలో రవాణా శాఖ సర్వీసులు అంటే చాలా కష్టతరంగా ఉండేవి.. ఏ సర్వీసు కావాలన్నా రవాణా శాఖ కార్యాలయం, ఏజెంట్ల చుట్టూ తిరగడంతో పాటు జేబులు ఖాళీ చేసుకోవాల్సిన పరిస్థితి. తర్వాత కాలంలో కేంద్రప్రభుత్వం అన్ని సర్వీసులు సులభతరం చేసింది.. గత ఏడాది అన్ని రాష్ట్రాలకు సంబంధించి పరివాహన్ సరతి అనే వెబ్సైట్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. కొన్ని సర్వీసులు మనం ఇంటి దగ్గర నుంచి చేసుకోవచ్చు.. రవాణా శాఖ కార్యాలయానికి కానీ, ఏజెంట్‌ని కాని సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసేటప్పుడు అక్కడ పొందుపరిచి ఉంటుంది. ఆర్టీఓ కార్యాలయానికి అవసరం లేదని.. కానీ నెల్లూరులో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలంటే కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే చాలు. దరఖాస్తుదారుడి వివరాలు నమోదు చేసి ఎంటర్ చేయగానే ఆధార్ సీడింగ్ అడుగుతుంది. ఆధార్ సీడింగ్ రవాణ శాఖ కార్యాలయంలో ఓకే చేయాలి. కానీ వారు ఓకే చేయడం లేదు. దీంతో నెలల తరబడి పెండింగులో ఉంటున్నా యి. ఆన్‌లైన్‌లో చూసి ఆటోమేటిక్‌గా అప్రూవ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. అన్ని కరెక్టుగా ఉన్నా పెండింగ్ పెడుతున్నారు. దరఖాస్తుదారుడు కార్యాలయానికి వెళితే అప్పుడు చేస్తున్నారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్‌లో పుట్టిన తేదీ వేరుగా ఉంటే, ఇంకా అంతే.. చుక్కలు చూపిస్తున్నారు. పుట్టిన తేదీ తేడా ఉంటే రిజెక్ట్ కొట్టడమో, పెండింగులోనో పెడుతున్నారు. కార్యాలయానికి వెళ్తే.. పుట్టిన తేదీ వేరుగా ఉంది. మార్చుకుని రమ్మని సమాధానం చెబుతున్నారు. ఇక్కడ అసలు సమస్య ఎదురవుతుంది. డ్రైవింగ్ లైసెన్సులో పుట్టిన తేదీ మార్చుకునే వెసులుబాటు లేదు. గతంలో రవాణా శాఖ అధికారులు మ్యానువల్‌గా వారికి తోచిన పుట్టిన తేదీ వేశారు. అదేవిధంగా ఆధార్ కార్డులు జారీ సమయంలో వారిష్టానుసారం పుట్టిన తేదీలు వేశారు. లైసెన్సులో కానీ, ఆధార్‌లో కానీ పుట్టిన తేదీ మార్చుకునే అవకాశం లేదు. అలాంటిది రెండింట్లో ఒకటిగా ఉంటేనే చేస్తామని ఆర్టీఓ కార్యాలయం అధికారులు పెండింగులో పెడుతున్నారు. ఇక గత్యంతరం

-మిగతా 2లో

గుట్టు చప్పుడు కాకుండా..

## ఇసుక దందా!

- విచ్చలవిడిగా పాతాళంలోకి గుంతలు
- చోటా నాయకుల చెయ్యి తడిపితే చాలు
- తవ్వుకో.. అమ్ముకో.. లక్షలు సొమ్ము చేసుకో!
- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు




**జలదంకి, మేజర్‌న్యూస్ :**

జలదంకి గ్రామంలోని ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న ఇసుక వాగులు, కుంటలు, గుట్టలు అక్రమార్కుల పాలవుతున్నాయి. వాగుల్లో, చెరువుల్లో ఉన్న ఇసుకను అక్రమార్కులు రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా పాతాళంలోకి గుంతలు తవ్వుతున్నారు. అక్రమార్కులు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు తీరు చూస్తుంటే తవ్వుకో.. అమ్ముకో.. అడిగేవారు లేరన్నట్లుగా ఉంది. జలదంకి గ్రామంలో అయితే కొంతమంది చోటా నాయకులని అడ్డం పెట్టుకొని ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్న చందాగా కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ఇసుక దందా కొనసాగిస్తున్నారని, సంబంధిత అధికారులు నిద్రమత్తులో మునిగిపోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న

## జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహా కొండపై వెలిసిన శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామిని, అమ్మవారిని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఫస్ట్ అడిషినల్ జడ్జ్ గీత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మొదటగా ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం విశేష పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి తీర్థ ప్రసాదంలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి ఎం.సుధీర్, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఆనం సోదరుల పుట్టినరోజు వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్‌లోని చింతా రెడ్డిపాలెంలో యూత్ ఆధ్వర్యంలో మాజీ ఎన్‌డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, ఆనం జయకుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతా రెడ్డిపాలెం ఆనం టీమ్ ఆధ్వర్యంలో నెల్లూరులోని ప్రగతి చారిటీస్‌లో కేకును కట్ చేసి అందరికీ అందించారు. చారిటీస్‌లో ఉన్న పిల్లలకు, వృద్ధులకు, వికలాంగులకు అల్పాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో నయూం, ప్రసాద్, అబ్బయ్య, మహిధర్ నాయుడు, బాబు, రవి, మదన్, శీను, బండ్ల ప్రసాద్, దయ, వెంకటేశ్వర్లు, దొరస్వామి, చింతా రెడ్డిపాలెం యూత్ తదితరులు పాల్గొన్నారు.



2లో

కావలి ముఖచిత్రం

## మారబోతుంది

కిరాణా మర్చంట్ అసోసియేషన్ నూతన ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే కావ్య

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

### బాధ్యతలు చేపట్టిన తట్టవర్తి రమేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తట్టపర్తి రమేష్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో వారి సమక్షంలో కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర స్థానిక నేతల మధ్య అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. రాజకీయ ప్రస్తావన లేని సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను భావిత రాలు గుర్తించుకునే విధంగా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేద ఆర్యవైశ్యులకు విద్యా, వివాహ అవసరాలకు అండగా నిలిచి, 1500 మంది ఏదైనా పండుగ ఫంక్షన్‌లు వివాహాలు జరుపుకొనుటకు అధునాతనమైన అంగులతో ఆర్యవైశ్య భవన్ నిర్మించాలని, ఉద్దేశంతో తను ఆలోచన రూపుదిద్దుకుంటుంది. కావలి ఆర్యవైశ్యులకు ఈ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా అండగా ముందుంటానని, అలాగే సమస్యను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డితో కలిసి ఏ విషయాలనైనా చర్చించి ఎక్కడ కూడా ఎమ్మెల్యే గౌరవాన్ని ప్రతిష్టను దిగజార్చే పనులు చేయకుండా నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ పదవికి ఏ నమ్మకంతో అయితే ఎమ్మెల్యే ఇచ్చారో నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి పేరు, ప్రతిష్టలు తీసుకొస్తానని తెలిపారు. అలాగే కావలి వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటానని, అధికారులతో సమస్యలు వచ్చినప్పుడు ఎమ్మెల్యే చర్చించి, ఆ సమస్యలను పరిష్కరించేందుకు నా వంతుగా కృషి చేస్తానని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కావలి తయారీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని కావలి పట్టణ ప్రజలకు కావలి పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ తెలిపారు.

# భూ బాధితుల పోరాటాన్ని జయప్రదం చేయండి




**కావలి, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ పరిపాలన కాలంలో వైసీపీ నాయకులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక పేదల భూములను లాక్కొని భయభ్రాంతులకు గురి చేసి ఉన్నారని, వారందరికీ అండగా సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలో దాసరి నాగభూషణరావు భవనంలో ఈనెల 28వ తేదీన భూ బాధితుల సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్న బాధితులు తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు, రాజకీయ నాయకులు పేదల భూములను బలవంతంగా ఆక్రమించుకున్నారని, అలానే చిత్తూరు జిల్లాలో వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ బాగోతాలు బయటకు వస్తాయని, దానికి సంబంధించిన ఫైల్స్‌ను ఆర్డీవో ఆఫీస్‌లో తగలబెట్టారన్నారు. అలానే అగ్రిగోల్డ్ బాధితుల భూములు కూడా బయటికి వచ్చేసరికి వాటిని కూడా తగలబెడుతున్నారని ఆరోపించారు. కావున ఎవరైతే గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఎవరైతే ఉన్నారో, వారందరూ సీపీఐ ఆధ్వర్యంలో భూ బాధితుల సదస్సును ఏర్పాటు చేశామని, ఈ సదస్సులో బాధితుల వారి భూ వివరాలు చెప్తే సమస్యలను చర్చించి ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి, వివరించి బాధితులకు వారి భూములను ఇప్పించేం దుకు సీపీఐ పోరాటం చేస్తుందని తెలిపారు. కావలికి సంబంధించిన మాజీ ఎమ్మెల్యే బంధువులు మద్దురుపాడు పాలకేంద్రం పక్కన స్థలాలను ఆక్రమించి ప్రహరీగోడ కట్టారని, వారు కూడా వస్తామని తెలిపారన్నారు. వెంగయ్యగారి పాలెం, ఇతర ప్రాంతాలలో కూడా రైతుల పొలాలను వ్రాయించుకుని రియల్ ఎస్టేట్ వేశారని, ఆ పొలాలకు డబ్బులు చెల్లించ కుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు కూడా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సీపీఐ కావలి సహాయ కార్యదర్శి పి.బోసు, నరసింహారావు, చేవూరి కొండయ్య పాల్గొన్నారు.

# కావలి ముఖచిత్రం మారబోతుంది

- నియోజకవర్గం అభివృద్ధి నా ధ్యేయం
- కిరాణా మర్చంట్ అసోసియేషన్ నూతన ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం స్థానిక దొడ్ల మనోహర్ రెడ్డి– నారాయణ కళ్యాణ మండపంలో నిర్వహించారు. కావలి కిరాణా మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. హాజరైన ఎమ్మెల్యేకి కిరాణా వ్యాపారులు ఘనంగా సత్కరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. కావలి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణానికి పెద్దపెద్ద సూపర్ మార్కెట్ మాల్స్ వస్తున్న సందర్భంగా వ్యాపారస్తులు వాటిని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వినియోగదారునికి నాణ్యమైన సరుకులు అందిస్తూ, వినియోగదారుల అభిమానాన్ని పొందాలని వినియోగదారులకు ఇవ్వవలసిన మర్యాద, కనీస బాధ్యతతోఉండాలి, అలాగే వ్యాపారస్తులు వినియోగదారులతో మంచి సత్సంబంధాలు పెట్టుకోవాలని, అప్పుడే వారి మధ్య అనుసంధానం పెరిగి వ్యాపారస్తులు వారి వ్యాపారాన్ని వృద్ధి చెందుకోవచ్చని తెలిపారు. అలాగే వ్యాపారులను అధికారులు ఇబ్బందులు పెట్టకుండా అధికారులకు తగు సూచనలు చేశామని తెలిపారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం లో అన్యాయాలు, అక్రమాలు జరగవని వ్యాపారస్తులు భయం లేకుండా నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని వారిని ఎవరు వచ్చి బెదిరించడం కానీ తమ పార్టీ స్వలాభం కోసం ఎవరిని కూడా పార్టీ ఇబ్బంది పెట్టదని ప్రశాంతంగా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యమంత్రి మనపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రామాయపట్నం పోర్ట్ ఏర్పోర్ట్, ఫిషింగ్ హార్బర్, పారిశ్రామిక సంస్థల రాకతో కావలి కనకపట్నం త్వరలో కాబోతుందని, కావలి ఒక గొప్ప నగరం కావడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆశ పడుతున్నారని తెలిపారు. మన తల్లిదండ్రులు ప్రేమించినట్లు కావలిని కూడా ప్రేమించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపి వారిని సత్కరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బీదా గిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలోక్య పోతుగంటి శ్రీకాంత్, ఆర్యవైశ్య సంఘ కావలి అధ్యక్షులు తట్టపర్తి రమేష్, తిరువీధి ప్రసాద్, జనసేన కావు నియోజకవర్గ ఇన్చార్జి అలహరి సుధాకం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరుకే ఆన్‌లైన్.. అన్నీ పెండింగే !

(మొదటి పేజీ తరువాయి)

లేక ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఏజెంట్లను ఆశ్రయిస్తే వారు క్షణాల్లో ఆధార్ సీడింగ్ చేస్తుండడం విశేషం. ఆధార్ సీడింగ్‌కు అదనంగా డబ్బులు తీసుకుంటున్నారు. దరఖాస్తుదారుడు స్వయంగా వెళ్లినా చేయని కార్యాలయ సిబ్బంది ఏజెంట్లును ఆశ్రయిస్తే క్షణాల్లో చేస్తుండడం విశేషం. ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు



విడవలూరు, మేజర్‌న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషిని సరైన దారిలోకి మళ్లించి.. కార్యోన్ముఖుడిని చేయడమే శ్రీ కృష్ణ అవతార అంతరార్థమని అన్నారు. భగవద్గీత బోధన.. మానవులకు ప్రేరణ కలిగించి కర్తవ్యాన్ని బోధించేదని పేర్కొన్నారు. మానవుడు ఎలా ఉండాలో శ్రీరామ అవతారం వివరించగా.. మానవ జీవితానికి అర్థం, పరమార్థాన్ని శ్రీకృష్ణ అవతారం తెలియజేస్తుందని చెప్పారు. ప్రజలందరూ శ్రీకృష్ణుడు చూపిన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## సదస్సుకు రండి.. ప్యాకేజీ కోసం పోరాటం చేద్దాం !

### కృష్ణపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ పిలుపు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సదస్సు రండి.. ప్యాకేజీ, నష్ట పరిహారం కోసం పోరాటం చేద్దామంటూ కృష్ణపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ అధ్యక్షులు సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య పిలుపు నిచ్చారు. ఈనెల 27న ముసునూరు వారి పాలెం కేంద్రంగా జరిగే అవగాహన సదస్సుకు ప్రజలు రావాలంటూ పైనపురం గ్రామ పంచాయతీ గిరిజన కాలనీలో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై అధ్యయనం చేశారు. బూడిదగుంట కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాక మూడు లక్షలు, ప్రజలకు ప్యాకేజీ 25 వేల రూపాయలు ఇవ్వాలని అజెండాతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నిర్వహకులు జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా, రైతు సమస్యలను విస్మరించిన పాలకులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజా రైతు సమస్యలను పూర్తిగా విస్మరించాయని సీపీఎం నాయకులు షేక్ ఫరుద్దీన్ బాషా, గుజ్జుల మల్లికార్జున్లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు వ్యాపారమయం అయ్యాయన్నారు. రాజకీయాల్లో ప్రజాస్వామ్యం తగ్గి కులాలు, మతాలు, ధన ప్రవాహం పెరిగిందన్నారు. ప్రస్తుత రాజకీయాలకు భిన్నంగా ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే ల క్ష్యంగా ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను నిర్మించేందుకు సీపీఎం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం పీటీసీ కాకు విజయమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య. సీపీఎం, సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, బయ్యన్న, గడ్డం నాగేశ్వరరావు, తిరుపతయ్య, నాయబ్ రసూల్, చిన్నఫరుద్దీన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులు చేయడమే

# లక్ పతి దీదీ ప్రధాన లక్ష్యం

- డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి
- మహారాష్ట్రలోని జలగాన్ నుంచి లక్ పతి దీదీ కార్యక్రమం ద్వారా మహిళలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ
- నెల్లూరు కలెక్టరేట్ నుంచి హాజరైన అధికారులు, మహిళలు





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, ఆగస్టు 25 : జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని 1.20 లక్షల మంది మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మహారాష్ట్రలోని జలగాన్‌లో నిర్వహించిన లక్ పతి దీదీ సమ్మేళన్ కార్యక్రమం ద్వారా దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళలనుద్దేశించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. దేశంలోని మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా తయారు చేయడమే సంకల్పంగా లక్ పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. భారతదేశం గర్వించేలా నారీ శక్తి ఆర్థిక పరిపుష్టికి అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు తన సందేశంలో ప్రధానమంత్రి వివరించారు. మహిళలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, స్వయం సహాయక సంఘాల మహిళలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లాలోని పొదుపు సంఘాల్లోని 1.20 లక్షల మంది మహిళలను గుర్తించి, వారికి అవసరమైన జీవనోపాదులను కల్పించి లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇప్పటికే కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ద్వారా మహిళల ఎంపికను పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం మేరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ వ్యాపారాలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణ సదుపాయం కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు జిల్లాలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది లక్ష రూపాయలకు పైగా ఆదాయాన్ని ఆర్జించి ఉపాధి అవకాశాలను విస్తరించడమే లక్ పతి దీదీ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఆయన వివరించారు. అనంతరం జిల్లాలోని పొదుపు సంఘాల మహిళలకు ప్రశంసా పత్రాలను, 869 స్వయం సహాయక సంఘాలకు 105.75 కోట్ల లక్ పతి దీదీ బ్యాంకు రుణాల చెక్కు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.7 కోట్ల ఉన్నతి రుణాలు, స్త్రీ నిధి ద్వారా రూ.50 కోట్లకు సంబంధించిన బ్యాంకు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు శారమ్మ, ఏపీడి రాజు, ఏపీఎంలు, డిపిఎంలు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు పాల్గొన్నారు.

## మహిళలను లక్ష్యాధికారులు చేయడమే లక్ పతి దీదీ ప్రధాన లక్ష్యం

బిజెపి రాష్ట్ర నాయకురాలు కాకు విజయలక్ష్మి



**సంగం, మేజర్ న్యూస్:** సంగం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఆదివారం పలు గ్రామాలు, సంఘం గ్రామంలో పొదుపు మహిళల తోటి ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన లక్కీ దిస్ అనే కార్యక్రమాన్ని మహారాష్ట్రలో నరేంద్ర మోడీ ప్రారంభించారు. అందులో భాగంగా మంకీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం తరువాతే ఈ కార్యక్రమం స్క్రీన్ ద్వారా అందరికీ తెలియజేసి తరువాత పొదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. పొదుపు మహిళలకు సర్టిఫికెట్స్ పొదుపు డబ్బు తోటి వ్యాపారం చేస్తున్న కొంతమంది మహిళలని గుర్తించి గ్రామాలు వారీగా వాళ్లకి సర్టిఫికెట్స్ అందజేశారు. పొదుపు గ్రూపులకు మంజూరైన లోన్స్ కూడా వాళ్లకి అందజేశారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు, బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు, ఎంపీపీ సంఘం సర్పంచ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు కాకు విజయలక్ష్మి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. మహిళలు ఒక కుటుంబానికి వెన్నెముకలా పని చేస్తున్నారని, వాళ్ళని చైతన్యపరచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. భారతదేశాన్ని ముందుకెళ్లడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థాని క విజయ మహల్ సెంటర్ కృష్ణ సాయి ఫంక్షన్ హాల్ నందు నెల్లూరు నగరంలో పలుకూడళ్ళలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ మండప నిర్వాహకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించింది. అధ్యక్షులు పి.సత్యనాగేశ్వరరావు అధ్యక్షతన గౌరవాధ్యక్షులు భయ్యా వాసు, ప్రధాన కార్యదర్శి పి సురేందర్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు వేలూరు మహేష్ పలువురు ప్రముఖులతో కూడిన ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంగా ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్ వద్దనున్న టీవీఎస్ కళ్యాణ సదన్ నందు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమై ఉత్సవాలు పూర్తయ్యే వరకు పని చేస్తుందన్నారు. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడానగరంలోని అన్ని గణేష్ మండపాలకు సింగిల్‌విండో పద్ధతిన అనుమతులు అందించేందుకు ఈ కార్యాలయం పని చేస్తుందన్నారు. నగరంలోని వినాయకచవితి గణేష్ ఉత్సవ నిర్వాహకుల ఏకాభిప్రాయం మేరకు సామూహిక గణేష్ ఉత్సవ శోభా యాత్రలను సెప్టెంబరు 11వ తేదీ నగరంలోని అన్ని సెంటర్లలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించి సాయంత్రంలోగా నిర్దేశించిన పెన్నా ఘాట్ నెల్లూరు చెరువు ఇరుకకళ పరమేశ్వరి దేవ స్థానం వద్దన్న గణేష్ ఘాట్‌ల వద్దకు చేరి తాత్కాలిక గణేష్ విగ్రహాలను నిమజ్జోత్సవం చేసే విధం గా కార్యాచరణను రూపొందించారు. నగరంలోని అన్ని ప్రాంతాల గణేష్ ఉత్సవ మంటప నిర్వహా కుల సమన్వయంతో పనిచేసేందుకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో సంఘటన కార్యదర్శి కొండపల్లి శ్రీకాంత్ కోశాధి కారి ఏవిఆర్ మోహన్‌రావు, కెవి సుబ్రమణ్యం పెట్టేటి భాస్కరరావు, బీ మల్లికార్జున్రెడ్డి, నూకరాజు మహేష్, కృష్ణారెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, హర్షవర్ధన్ శ్రీనివాసులు రెడ్డి, కాకు మురళిరెడ్డి, డిటి హరికృష్ణ నెల్లూరు నగరంలోని నలుమూలల నుంచి గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళలనులక్షాధికారిని చేయడమే లక్ష్యం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పొదుపు సంఘాల్లో మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం లక్పత్ దీదీ పథకాన్ని ప్రవేశపెట్టిందని వెలుగు ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్రలో లక్పత్ దీదీ పథకాన్ని ప్రారంభించడంతో స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సమైఖ్య ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లల్లో కుటుంబం యొక్క సంపాదనలో ఖర్చు లుపోను నెలకు రూ.10 వేలు మిగులు ఆదాయం, ఏడాదికి రూ.లక్ష సంపాదించాలన్నదే పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రతి మహిళ జీవనోపాధులను మెరుగుపర్చి సుస్థిర ఆదాయం పొందాలన్నారు. మండలంలో 8,800 మంది పొదుపు మహిళలు ఉండగా లక్పత్ దీదీ పథకం కింద తొలివిడతగా 1,750 మంది మహిళలను ఎంపిక చేశామన్నారు. వీరికి బ్యాంకులింకేజ్, స్త్రీనిధి ద్వారా రుణాలు చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం సీఆర్పీలు, మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మిత్ర అధ్యక్షురాలు సువార్తమ్మ, కోశాధికారి చంద్రకళ, సీసీలు, ఈవోఏలు పాల్గొన్నారు.

## వివాహా ఖర్చులకు ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని హరిజనవాడకు చెందిన ఈర్ల చిన్నమ్మి కుమార్తె నాగమణి వివాహం సందర్భంగా ఖర్చుల నిమిత్తం మన ఫౌండేషన్ అధినేత. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి పర్వదినం మీ జీవితంలో ఆనందం నింపాలి : మంత్రి నారాయణ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** భక్తితో నిండిన ఈ కృష్ణాష్టమి పర్వదినం.. మీ జీవితంలో ఆనందం, శాంతి నింపాల ని, అలాగే ఆ శ్రీకృష్ణుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాం క్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్ట మికి హిందూ సాంప్రదాయంలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంటుంద న్నారు. ముఖ్యంగా ఈ పండగ రోజున హిందువులంతా ఎంతో భక్తిశ్ర ద్ధలతో ఉపవాసాలు పాటించడమే కాకుండా శ్రీకృష్ణుడి భజనల మధ్య ప్రత్యేకమైన పూజలు చేస్తారని చెప్పారు. కృష్ణుడు నడిచిన మార్గంలోనే అందరూ ముందుకు సాగాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

## వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ధర్మకర్త మండలి నియామకానికి

# నోటిఫికేషన్ విడుదల



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వెలిసిన శ్రీ వేదగిరి లక్ష్మీనర సింహస్వామి దేవస్థానానికి దేవాదా య, ధర్మదాయ శాఖ చట్టం 1987, సవరణ చట్టం 31/2019 ప్రకారం, 15 పరిచ్ఛేదం ప్రకారం ధర్మకర్తల మండలి నియామకం కోసం నోటిఫికేషన్ శుక్రవారం (23వ తేదీ) నుండి 20 రోజుల (సెప్టెంబర్ 11వ తేదీ) లోపు దేవదాయ, ధర్మదాయ శాఖ చట్టం 30/87 లోని సెక్షన్ 17(3)(ఎ)లో నిబంధనలలో పేర్కొన్న నమూనా ఫారం-2 ద్వారా ఉప కమిషనరు, దేవాదాయ ధర్మదాయ శాఖ, గుంటూరు వారికి తమ దరఖాస్తులు పంపాల్సి ఉంటుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సుధీర్ తెలియజేశారు.

# కొనగలమా.. తినగలమా.. ఊరుకుండగలమా..

- తగ్గని ధరవరలు
- ఆత్మకూరులో కూ(క్రూ)రగాయలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మార్కెట్‌లో రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతున్న కూరగాయలను కొనగలమా, తినగలమా, లేక ఊరుకుండగలమా అంటూ అందరూ ఆవేదనతో చెబుతుండగా పలువురు మహిళలైతే ఆవేదనతోపాటు సర్కారుపై ఆగ్రహిస్తున్నారు. నెలలోపే కూరగాయల ధరలు కొండెక్కాయి. మరీ టమోటాలు, పచ్చిమిర్చి నాలుగురెట్ల ధరలు పెరిగి ఆకాశంకు చేరుకున్నాయి. కానీ కూరగాయలు నిత్యావసరం, అందునా టమోటాలు, పచ్చిమిర్చి నితావ్యపరంగా ఉన్న విషయం అందరికీ తెల్సిందే. గత నెలలో ఒకకెజి టమోటాల ధర 30రూపాయలు కాగా నేడు 100నుండి 110రూపాయల వరకు ఉంది. పచ్చిమిర్చి గతనెలలో కేజీ ధర 40రూపాయలు కాగా నేడు 120రూపాయలుగా ఉంది. ఇక బెండకాయలు, వంకాయలు, కాకరకాయలు, ఉర్లగడ్డలు, చేమగడ్డలు, బీర, సొర, చిక్కుడు తదితరాలు కెజిపై 20రూపాయల వరకు ధర పెరిగింది. కానీ టమోటాలు, పచ్చిమిర్చి కొనే పరిస్థితి లేదని, అయినా అనివార్యమై అదనపు భారం మోస్తూ తీవ్రంగా అవస్థలు పడుతున్నామని, అసలే నిత్యావసరసరుకుల ధరలు పెరిగి ఉండగా కూరగాయలు మూడురెట్టు, నాలుగురెట్లుగా పెరిగినందున సాధారణ, పేద, మద్య తరగతి జనాలు ఎలా జీవనం సాగించాలి అంటూ పలువురు ప్రశ్నిస్తూ ప్రభుత్వంపై శాపనార్ధాలు పెడుతున్నారు. కానీ



ఆ శాపనార్ధాలు ప్రభుత్వానికి విన్పించేవికాదని, తాము మాత్రం ఏపూటకాపూట, ఏరోజుకారోజు తమ సంపాదనలో అధికంగా టమోటాలకు, పచ్చిమిర్చికే వెచ్చించాల్సి వస్తుందని పలువురు మహిళలు చెబుతున్నారు. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే పేద, మద్యతరగతి జనాలు ఎలా పొట్టనింపుకోవాలి, ఎలా పూటగడుపుకోవాలి అని ప్రశ్నిస్తున్నారు. ఈపరిస్థితిని గురించి ప్రజాప్రతినిధులుకానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకునే పరిస్థితి కానరావడం లేదు. వ్యాపారులు మాత్రం పైన మార్కెట్‌లో తమకు లబించే ధరలనుబట్టే తామూ ధరలు పెంచి విక్రయించాల్సి వస్తుందంటున్నారు. మరి ఈసమస్యకు పరిష్కారం ఎలా, టమోటాలు, పచ్చిమిర్చి కొనుగోళ్ళే తమ సంపాదన వినియోగించుకోవాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి పాలకులు ఏమైనా గమనిస్తారేమో, ధరలను నియంత్రిస్తారేమో, సబ్సిడితో సరఫరా చేసేలా యోచిస్తారేమో చూడాల్సి ఉంది.

# గ్రామాలలో గొంతు తడవని సురక్షిత తాగునీరు

- నిలిచిపోయిన జల్ జీవన్ పథకాలు
- జల్ జీవన్ లక్ష్యం నెరవేరేనా?



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తగినంత సురక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్రంలోని తాగునీరు, పారిశుధ్య జలశక్తి మంత్రిత్వ శాఖ జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నేషనల్ జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 2019 ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. 2024 నాటికి ఫంక్షనల్ గృహ టాప్ కనెక్షన్ల ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు 55 లీటర్ల సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలనేది జల్ జీవన్ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పరిమాణంలో ఈ పథకం కింద నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా గల 19 కోట్ల గ్రామీణ గృహలలో నేటికి 12 కోట్ల గృహాలకు అనగా 63 శాతం గృహాలకే కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేయబడుతుంది. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కొండాపురం మండలం అత్యంత వెనకబడి ఉంది. ఈ మండల పరిధిలో 19 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలో సుమారు పదివేల కుటుంబాలలో 40 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాలలో భూగర్భజలంలో ఫ్లోరిన్ ప్రభావం అధికంగా ఉంది. ఇప్పటికీ అనేక గ్రామాల ప్రజలు అధిక ఫ్లోరిన్ కలిగిన నీటిని తాగాల్సి వస్తుంది. కొంతమంది వాటర్ ప్లాంట్ల నుండి మంచినీటిని కొని తాగుతున్నారు. వ్యాపారస్తులు, సంపన్నులైతే పక్క మండలాల నుంచి తాగునీటిని తెప్పించుకుని తాగుతున్నారు. ఉద్యోగస్తులయితే ఇక్కడ నివాసం ఉండడానికి భయపడుతున్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సక్రమంగా అమలు జరిగితే మండల ప్రజానీకానికి సురక్షిత తాగునీటి కష్టాలు తీరుతాయి. మండలంలో జల్ జీవన్ మిషన్ కింద రూ.4.82 కోట్ల నిధులతో 26 తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నా కొండాపురం మండలంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని కొండాపురం, వెలిగండ్ల చింతల దేవి, తూర్పు ఎర్రబల్లి, గరిమినపెంట, కొమ్మి పంచాయితీలలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు ప్రారంభమైన 15 పథకాల్లో కొన్ని శంకుస్థాపనలతోనే నిలిచిపోయాయి. కొన్ని వివిధ దశల్లో నిలిచిపోయి ఉన్నాయి. కొన్నింటి ద్వారా అరకొర సేవలు మాత్రమే అందుతున్నాయి. ఈ పథకం కింద పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. అధికారులు అటువంటి చోట్ల రీ టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి గ్రామాలలో తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# సోమశిల చెక్ పోస్ట్ వద్ద కానరాని సిబ్బంది

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల లోని ప్రాజెక్టు వద్ద గల ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది జాడే కానరావడం లేదు. చెక్ పోస్ట్ వద్ద గార్డు,హెల్పర్ ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంపై సర్వత్ర విమర్శలు వినవస్తున్నాయి. రాత్రి వేళల్లో అక్రమంగా వివిధ రకాల లోడ్‌లతో పలు వాహనాలు పైన పట్టకప్పుకొని అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి అన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగింది. నిత్యం నిఘాతో వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఉండాల్సిన పరిస్థితి ఇక్కడ కానరావడం లేదు. ఈ విషయంపై ఆత్మకూరు ఎఫ్ఆర్ఓ శేఖర్ ను వివరణ కోరగా 24 గంటలు గార్డు, హెల్పర్ చెక్ పోస్ట్ వద్ద ఉండాలని తెలిపారు.ఆ తరహా పరిస్థితి ఇక్కడ లేదని తెలపడంపై ఆయనే ఆశ్చర్యం వ్యక్తం చేశారు.వారిని హెచ్చరిస్తానని అన్నారు.

# రాపూరులో లక్ పతి దీదీ ప్రత్యేక కార్యక్రమం

- ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏపీఎం ఆధ్వర్యంలో నిర్వహణ
- సమావేశానికి హాజరైన ఎస్‌హెచ్‌జిల సభ్యులు
- ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం
- ఇన్‌చార్జ్ ఏపీఎం మాధవి




**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** సమాజంలో ఆర్థికంగా ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే ముఖ్య ఉద్దేశంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో లక్ పతి దీదీ పథకాన్ని ఆదివారం ప్రారంభించడం శుభ పరిణామం అని రాపూరు మండల ఇన్చార్జ్ ఏపీఎం మాధవి తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన రాపూరులోని మండల సమాఖ్య ఆధ్వర్యంలోఎంపీడీవో కార్యాలయంలో స్వయం సహాయక బృందాల సభ్యులతో లక్ పతి దీదీ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంఘంలోని సభ్యురాలకు లక్ పతి దీదీ పథకాన్ని గురించి తెలియజేయాలని ఇన్‌చార్జ్ ఎపిఎం మాధవి. లక్ పతి దీదీ పథకం ద్వారా గ్రూపులోని ప్రతి సభ్యురాలు మూడు లక్షల వరకు రుణం పొందవచ్చు అని అందులో 50వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని రెండు లక్షల 50వేల వరకు పావలా వడ్డీతో రుణాలు పొందవచ్చని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలని ఇన్‌చార్జ్ ఏపిఎం మాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, విఓఎలు, సీసీలు, హెచ్‌జీ సభ్యులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# సంగంలో లక్ పతి దీదీ ప్రత్యేక కార్యక్రమం

- ప్రతి మహిళ లక్షాధికారి అయ్యే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ కంటబత్తిన పద్మావతమ్మ




**సంగం, మేజర్‌న్యూస్ :** సమాజంలో ఆర్థికంగా ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే ముఖ్య ఉద్దేశంగా ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలో లక్ పతి దీదీ పథకాన్ని ఆదివారం ప్రారంభించడం శుభ పరిణామం అని సంగం మండల ఎంపీపీ కంట బత్తిన పద్మావతమ్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన సంగం మండల సమాఖ్య ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక బృందాల సభ్యులతో లక్ పతి దీదీ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంఘంలోని సభ్యురాలకు లక్ పతి దీదీ పథకాన్ని గురించి తెలియజేయాలని ఏపీఎం విజయలక్ష్మి తెలిపారు. లక్ పతి దీదీ పథకం ద్వారా గ్రూపులోని ప్రతి సభ్యురాలు మూడు లక్షల వరకు రుణం పొందవచ్చు అని అందులో 50 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని రెండు లక్షల 50 వేల వరకు పావలా వడ్డీతో రుణాలు పొందవచ్చని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలని ఏపీఎం విజయలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, విఓఎలు, సీసీలు, హెచ్‌జీ సభ్యులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# వీవర్స్‌కాలనీలో సమస్యల కాపురం.. కనికరించని పాలకవర్గం


రోడ్డు అధ్వాన్నంగా ఉన్న దృశ్యం


కనీససౌకర్యాలు లేని వీవర్స్‌కాలనీ

- అధ్వాన్నపు రోడ్లతో అవస్థ
- అస్థవ్యస్థంగా డ్రైనేజి వ్యవస్థ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్‌కాలనీలో సమస్యలు కాపురం చేస్తున్నాయంటూ కాలనీవాసులు పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనాదిగా తాము గొంతెత్తి అరుస్తున్నా తాగునీటి సమస్య కొంత మేరకు తీరిందే తప్ప రోడ్లు, డ్రైనేజి సమస్యలు తీరడం లేదని వారు చెబుతున్నారు. అసలే ఈకాలనీ ఏరియా లోతట్టు తేలికనేల ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికి కూడా బురద మయమౌతుంటుంది. పట్టణానికి ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఈకాలనీ గతంలో నెల్లూరుపాళెం పంచాయతీ పరిధిలో ఉంటూ కనీస వసతులకు నోచుకోలేదు. ఏడేళ్ళ క్రితం మున్సిపాలిటీలో చేరినా సమస్యలు నేటికీ పరిష్కారం కావడం లేదు. అక్కడున్న వారంతా చేనేత కార్మికులు కాగా ఇతరులు కూడా కొందరు అక్కడకు చేరుకున్నారు. గతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతకాలం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారని, అనంతరం కొంతమేరకు సమస్య పరిష్కరించారని చెబుతున్నారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, సైడు కాలువలు అక్కడక్కడా కొంతవరకే నిర్మించడంతో ఎక్కడికక్కడే నీరు నిల్వ అవుతుంటాయని వారు ఆవేదనతో చెబుతున్నారు. గతంలో ఓట్లు ఆత్మకూరు పంచాయతీలో, పరిధి నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండగా తమ సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మున్సిపల్ పరిధిలోని చేరినా ఫలితం లేకపోతుందని వారు వాపోతున్నారు. తమ కాలనీ పట్టణానికి దాదాపు 2కిలోమీటర్ల దూరంలో ఉండగా ఇక్కడ పాఠశాల లేనందున తమ బిడ్డలు కాలినినడకన వెళ్ళడం ఇబ్బందికరంగా ఉంటుందంటున్నారు. అన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, సైడుకాలువలు నిర్మించుకుంటున్నా తమ కాలనీలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని వారు ఆవేదనతో చెబుతున్నారు. జిల్లా కలెక్టరయినా స్పందించి తమ అవస్థలు తొలగించాలని వారు కోరుతున్నారు.

# కార్యాలయాల ఆవరణాల్లో పందులమయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో పందులస్వైరవిహారం పరిపాటి కాగా ఒకటి కాదు, రెండుకాదు ప్రభుత్వ కార్యాల యాలుండే ప్రాంగణంలో, బివిఎస్‌ఎన్‌ఎల్, తహశిల్దారు కార్యాలయంలో కూడా నిత్యం గుంపులుగా పందులు సంచరిస్తుండగా అక్కడికొచ్చే అధికారులు, ఉద్యోగులు, ప్రజలు, ఉపాధ్యాయులు చూస్తూనే ఏమీచేయలేక పోతున్నారు. పట్టణంలో ఇందుగలడందులేవన్న చందంగా ఎక్కడ బట్టినా పందులు స్వేరవిహారం చేస్తుండడం, తరచూ అధికారులు పందుల యజమానులతో సమావేశాలు పెట్టి హెచ్చరిం చడం, జనావాసాల మధ్య పందులతో ప్రజలు ఇబ్బందిపడుతున్నందున నిషేధం ప్రకటించడం అనాదిగా జరుగుతూనే ఉన్నా పందులను తరలించలేకున్నారు. పందులకోసం పట్టణ శివార్లలో ప్రభుత్వం ఐదెకరాల భూమిని కూడా ఇచ్చారు. అక్కడ నీరు తదితర సౌకర్యాలు కల్పిస్తామని


ఎంఈఓ కార్యాలయం ఎదుట పందుల గుంపులు

అధికారులు వారికి చెబుతుంటారు. ఎలాంటి ఫలితం లేకపోతుంది. ఆర్డీఓ, ఎంపీడీఓ, మండల విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వైఎస్‌ఆర్ క్రాంతిపథకం, ఉపాధిహామీ పథకం కార్యాలయాలున్న ఈ ప్రాంగణంలో నిత్యం పందులు గుంపులుగా తిరుగాడుతుంటాయి. కార్యాల యాల అధికా రులు, ఉద్యోగులు, అక్కడికొచ్చే ఉపాధ్యాయులు, ప్రజలు ఆపందులను చూస్తూనే ఇబ్బంది పడుతూనే నిస్సహాయులుగా ఉంటున్నారు. మున్సిపల్ అధికారులే వివిద శాఖల అధికారులతో కలిసి స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# గ్రామస్థాయి నుంచి బిజేపీని బలోపేతం చేస్తాం : బాజీ షేక్




**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని, బిజెపి జిల్లా కార్యాలయంలో సంస్థగత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల సంఖ్యా బలాన్ని పెంచేటటువంటి కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని, దేశంలో దక్షిణాది రాష్ట్రలలో బలమే లేదని చెప్పిన విపక్షాల మాటల్ని తిప్పికొడుతూ 2024లో చేసినటువంటి ఎన్నికల ప్రయోగం ఏ రకంగా విజయవంతమైందో, ఎన్డీఏ కూటమి ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకునే విధంగా పరిపాలన ఇస్తుందో మనమందరము చూస్తున్నాం గత పాలనలో ఏ విధంగా అవినీతి జరిగిందో, సంక్షేమ పథకాలు ఏ విధంగా విస్మరించబడ్డాయో, వాటిని కూడా విశదీకరించుకుంటూనే అటువంటి పరిస్థితులు రాకుండా ప్రజ మోదమైనటువంటి పాలన అందించేటటువంటి కార్యక్రమాల్లో ఈరోజు ఎన్డీఏ యొక్క ప్రభుత్వం నడుస్తున్నటువంటి పరిస్థితి.. సెప్టెంబర్ 1 తేదీ నుంచి 16వ తేదీ వరకు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని ఆత్మీయులతో దేశ అభివృద్ధి ఆకాంక్షించే వ్యక్తులతో, కలుస్తామని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీకి మైనార్టీలు వ్యతిరేకం అని చెప్పినటువంటి పార్టీ విపక్షం ఈనాటి ప్రతిపక్షం హెూదా లేని పార్టీ వైసిపి ఆలోచన ఏదైతే తిప్పి కొట్టాం ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ దగ్గర నుంచి ఆదోని వరకు విశాఖపట్నం వరకు అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి మైనారిటీలు భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించినటువంటి పరిస్థితి. ఈ రాష్ట్రంలో ఉన్న మైనారిటీలకి, సమాజంలో ఉన్న మిగతా వర్గాల అందరూ అభివృద్ధినీ కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బాషా ఇతర మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అష్టమ తిథి, రోహిణి నక్షత్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు : జ్యోతిష రత్న మురళీకృష్ణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణుడు అర్ధరాత్రి సమయంలో అష్టమ తిధిలో రోహిణి నక్షత్రంలో జన్మించినారని ఈ సందర్భంలోనే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవాలని ప్రముఖ జ్యోతిష శిరోమణి జ్యోతిష రత్న అనేటువంటి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన తన జ్యోతిష కార్యాలయం నందు **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడారు. ఈనెల 26వ తేదీన సోమవారం శ్రీ కృష్ణాష్టమి పండుగను చేసుకోవాలని తెలిపారు. కృష్ణాష్టమి పండుగపై జ్యోతిష శాస్త్రం అనుసరిస్తూ స్పష్టమైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేశారు. ఈనెల 26వ తేదీన అనగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవాలన్నారు. సోమవారం రాత్రి 2.21 వరకు అష్టమ తిధి ఉంటుందన్నారు. ఈ రోజునే మధ్యాహ్నం 3.59 నిమిషాలకు రోహిణి నక్షత్రం ప్రారంభం అవుతున్నట్లు జ్యోతిష రత్న పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సూర్యోదయ రోహిణి ప్రకారం మంగళవారం కృష్ణ జయంతి జరుపుకుంటారని అన్నారు. శ్రీ కృష్ణాష్టమి జరుపుకునే వారు కృష్ణుడుపటం ఏర్పాటు చేసుకొని భక్తిశ్రద్ధలతో పూజ జరుపుకోవాలన్నారు. నైవేద్యంగా పాలు, మీగడ, వెన్న, పాల కాయలు, నేరేడు పండ్లు నైవేద్యంగా పెట్టి వెండి గిన్నెలో పాయసం ఉంచాలని ఆయన తెలియజేశారు. శ్రీ సూక్తం చదివి చంద్రుడికి నివేదన చేస్తే ఆయా కుటుంబాలకు శుభ ఫలితాలు కలుగుతాయని వెల్లడించారు. శ్రీకృష్ణుడు లీలా ఘట్టాలు, అదేవిధంగా కృష్ణాష్టకం చాలా మంచిదని తెలిపారు.

# జలదంకి ఎస్‌ఐగా సయ్యద్ లతీఫున్నీసా బాధ్యతలు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ఎస్‌ఐగా సయ్యద్ లతీఫున్నీసా ఆదివారం ఆమె కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేస్తున్న ఆదిలక్ష్మి నెల్లూరు విఆర్‌కు బదిలీ కాగా, నెల్లూరు చిన్న బజార్ నుంచి జలదంకి ఎస్‌ఐగా సయ్యద్ లతీఫున్నీసా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్‌ఐను పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈమె గతంలో ఉదయగిరి పోలీస్ స్టేషన్లో మహిళా ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగం కావాలని కోరారు.

# సంగం మిత్ర కార్యాలయంలో లక్షాధికారి మహిళా




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలం సంఘమిత్ర కార్యాలయంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రారంభించిన లక్షాధికారి మహిళా సందర్భంగా సంఘమిత్ర సిఆర్పిలకు వివో ఏ లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి స్థానిక సర్పంచ్ ఇంగిలాల చైతన్య కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్నారెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో మొదటి నుంచి మహిళాభ్యుదయానికి చేస్తున్న కృషిని మహిళల పట్ల ఆయన గల ఆదరణ వివరించారు. ఈ పథకం ద్వారా పేద మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏపీఎం శైలజ మాట్లాడుతూ.. బ్యాంకుల ద్వారా రూ.66 కోట్ల 44 లక్షలతో 110 మంది ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ అరవై ఐదు లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు అదేవిధంగా మహిళల స్వయం ఉపాధి కోసం 18 మందికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల వంతున రూ నలభై మూడు లక్షల 50 వేలు అందించడం జరిగిందన్నారు. 3333 గ్రామీణ గ్రూపుల వారికి సర్టిఫికెట్లు ముఖ్య అతిథుల చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు వివోఏలు పాల్గొన్నారు.

## చోళరాజుల వైభవచిహ్నం..

# మహిమలూరు వేణుగోపాలస్వామి ఆలయం


వేణుగోపాలస్వామి ఆలయ గర్భగుడి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో నాటి చోళుల పాలనీ వైభవానికి తీపి చిహ్నంగా ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం కొంత కాలం ఆదరణకు నోచుకొనకున్నా తదుపరి జీర్ణోద్ధరణ జరిగి కళకళలాడుతుంది. ఆత్మకూరు ప్రాంతంలో వివిద వంశాల రాజులు పరిపాలించిన చరిత్ర ఉంది. మండలంలోని మహిమలూరును చోళులు పాలించిన రోజుల్లో నిర్మితమైన శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం అలనాటి అవశేషంగా ఉంది. ఆగ్రామానికి చెందిన పొన్నవోలు రాజ గోపాల్‌రెడ్డి, లక్ష్మికాంతమ్మ దంపతులు చొరవతీసుకొని స్వంత భూరివిరాళం సమకూర్చడంతోపాటు ప్రభుత్వం నుండి కూడా కొంత నిధులు రాబట్టి ఆలయాన్ని జీర్ణోద్ధరణ గావించారు. ఈఆలయ చరిత్ర ఎంతో ఘనమైనది కావడంతో ఇరుగుపొరుగు గ్రామాల వారు కూడా దర్శించుకుంటుంటారు. అడుగడుగునా ప్రాచీన అవశేషాలతో ఈ ఆలయం దర్శనమిస్తుంది. శాలి వాహనశకం 1838నలనామ సంవత్సరంలో మహిమ లూరు వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆధారాలున్నాయి. అప్పట్లో ఈ ప్రాంతాన్ని చోళులు పరిపాలించారని, వారు మహిమలూరు ప్రధానకేంద్రంగా పాలన సాగించారని శాసనాలు న్నాయి. ఈగుడిలోని శాసనాలనుబట్టి బట్టి బుజబలవీర ఎర్రసిద్ధన దేవచోడమహారాజు త్రిభువన చక్రవర్తియగు కుళోత్తుంగచోళునకు సామంతుడని, నెల్లూరును పాలించిన మనుమసిద్ధి ముత్తాత గొల్లపిండి బియ్యపునాయుడు మహా ప్రధానిగా, సమస్త సేనానిగా ఉండేవారని తెలుస్తోంది. తన సోదరుడు బమ్మి నాయుడు తిరువడిబలిలోని తోకగూడూరునాటికి రాజధానియైన మహి మలూరులో చెన్నకేశవస్వామి ప్రతిగా కొన్ని గ్రామములు దానం చేసెనని ఆధారాలు న్నాయి. ఎర్రసిద్ధన నాటి మట్టికోట, చెన్నకేశవస్వామి ఆలయం మహిమలూరులో శిధిలమయ్యాయి. ప్రాచీన శిల్పకళా నైపుణ్యం ఉట్టిపడేలా నాటి శిలలు, రాతిస్థంభాల మండపం, గుడి తదితరాలు అందరినీ విశేషంఆ ఆకట్టుకుంటుంటాయి. పురాతన నగిషీతో మూలవిరాట్ రాతివిగ్రహం, మరో 3విగ్రహాలున్నాయి. గుడిలోని రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల పంచలోహ విగ్రహాలను 22సంవత్సరాల క్రితం దొంగిలించగా కొంతకాలానికి ఆచూకి లబించింది. ఆలయ ప్రధానద్వారం, ఎత్తైన గోపురం, ప్రాకారస్థంభాలు ఒకే రాతితో నిర్మించిన ద్వారబంధురాలు అనాటి శిల్పకళామేధాసంపత్తిని చాటుతున్నాయి. 1926లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో వైద్యుల శ్రీగంజాం నర్శింహాచార్యులు ఆలయంలో నిత్యధూపధీప నైవేద్యాలను పునరుద్ధరించారు. ఈ ఆలయానికి గతంలో మహలూరు, దేపూరు, నాగులపాడు, నారంపేట, కరటంపాడు, రేవూరు, పొనుగోడు, అప్పారావుపాళెం, మురుగుళ్ళల్లో మాన్యాలుండేవి. ఈ ప్రాచీన ఆలయం అందరినీ విశేషంగా ఆకట్టుకుంటుండడంతోపాటు స్వామి, అమ్మవార్లు అందరికీ అత్యంత మహిమగలవారుగా నమ్మకం కలిగి దర్శనం చేసుకుంటుంటారు. అనేకమంది ఆలయం ప్రాంగణంలో వివాహాలు చేసుకుంటుంటారు.


ఆలయ ఆవరణలో రాతివిగ్రహాలు


మహిమలూరులోని ప్రాచీనశిల్పకళావైభవం ఉట్టిపడే వేణుగోపాలస్వామి ఆలయం


గర్భగుడిలోని వేణుగోపాలస్వామి విగ్రహం


ఆలయంలో అమ్మవారి విగ్రహం

# గృహనిర్మాణ బకాయిలు చెల్లించి పుణ్యం కట్టుకోండి


పునాదుల్లో ఆగిన గృహనిర్మాణం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో గత తెలుగుదేశం పభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇవ్వకపోగా గత వైసిపి ప్రభుత్వంలో నిధులు ఇవ్వనందున ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటుండగా మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినందున ఇప్పటికైనా బిల్లులు చెల్లించి పుణ్యంకట్టుకోండని వారు ప్రాధేయపడుతున్నారు. 2014లో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239 గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా గత వైసిపి ప్రభుత్వం ఆ బకాయిల గురించి పట్టించుకోనందున ఇక తామంతా గుడిసెలకే పరిమితమా అని పలువురు అభిప్రాయపడుతుడేవారు. కాగా తాజాగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడం, అభివృద్ధి, సంక్షేమంపై అడుగులువేసే ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్రమంత్రివర్గంలో దేవాదాయశాఖామంత్రి పదవిని దక్కించుకొని కొనసాగుతున్నందున ఆయన దృష్టి సారిస్తే తమ బకాయిలు చెల్లిస్తే గృహాలను నిర్మించుకుంటామని వారంతా చెబుతున్నారు.

## వైసీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం

### ▶ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ట్రంకు రోడ్లో ఉన్నఆర్ ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం కావలి నియోజకవర్గం నాయకులు ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీ, సర్పంచులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించి, కావలి నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులపై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎన్నో వాగ్దానాలు చేసి గెలిచారని ఆ వాగ్దానాలను ప్రజలకు నెరవేర్చి వరకు పోరాడాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఈ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం పని చేస్తున్నాయని మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయం నందు పొదుపు మహిళా సమక్షంలో కేంద్రం ప్రవేశ పెట్టిన లక్ పతి దీది పథకం ఏపీఎం బుజ్జమ్మ ఏర్పాటుచేసిన కలిసి ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నత కోసం ప్రవేశపెట్టిన లక్పతి దీది పథకం మహిళల జీవనోపాధి కోసం తోడ్పడు తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం పొదుపు సంఘాల ద్వారా జీవనోపాధి కల్పిస్తూ సమాజంలో ఎదు గుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో మర్రిపాడు మండలంలోని పొదుపు సంఘాలు సమైక్యతలో పారదర్శక చూపిస్తూ బ్యాంకు ద్వారా రుణాలు పొంది మహిళలు జీవనోపాధి పొందడంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ముందుకు సాగుతున్నారు. మహిళా సంఘం ఏర్పాటులో ఎంతో కృషిచేసిన పొదుపు వీఓఏలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను పొదుపు మహిళలకు శ్రీనిధి లోన్లు కింద మండలంలో 170 గ్రూపులకు ఐదు కోట్ల 50లక్షలు నిధులు బ్యాంకులా ద్వారా మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో మహిళలకు మరిన్ని సంక్షేమాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మహిళలు సంక్షేమ పథకాలు పొందకపోవడంతోపాటు పలు ఇబ్బందులు ఎదుర్కొన్న రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. అందువలన ఆలోచించి రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని మార్చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బందితో పాటు మండలంలోని పొదుపు గ్రూపు మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆనందానికి శత్రువులు అత్యాశ, ఈర్ష్య, అసూయ




▶ మంచిమాటలో 'వెలిశెట్టి'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో మానవుల ఆనందానికి ప్రధన శత్రువులు అత్యాస, ఈర్ష్య, అసూయలని విశ్రాంత ఉపాధ్యాయులు, తెలుగుభారతిసేవాసమితి సలహాదారు వెలిశెట్టి నారాయణరావు పేర్కొన్నారు. ప్రతినెలలో ఒక ఆదివారం ఆత్మకూరులోని తెలుగుభారతి సేవా సమితి ఆధ్వర్యంలో మంచిమాట కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఆదివారం "జీవించడం ఒక కళ" అనే అంశంపై స్థానిక గ్రంధాలయ ప్రాంగణంలోని సమితి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తగా నారాయణరావు పాల్గొని ప్రసంగించారు. దేవుడిమీద నమ్మకం, భక్తి కలిగినవారు సాధారణంగా తమ పద్ధతిలో అనేక కోర్కెలు తీర్చాలని, వరాలివ్వాలని కోరుకుంటుంటారని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి మానవజీవితమే దేవుడిచ్చిన వరమన్నారు. ఈ విషయాన్ని ఎవరూ గుర్తించడంలేదని, దాంతోనే ఉన్నదానితో సంతృప్తిపడకుండా ఆనందం కన్నా నిరాశే అధికంగా వెలితిగా కొనసాగుతుంటారన్నారు. అతికొద్ది మంది మాత్రమే జీవితాన్ని దేవుడిచ్చిన వరంగా భావిస్తుంటారన్నారు. అలాంటి వారికే జీవించడం ఒక కళ అని తెలుసన్నారు. జనుల ఆనందానికి బద్ధ శత్రువులు అసంతృప్తి, అత్యాస, ఈర్ష్య, అసూయ కారణాలని నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈకారణంగా మనం సంతోషంగా ఉండలేమని, పొరుగువారిని సంతోషంగా ఉండనివ్వలేమని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా తెలుగుభారతిసేవాసమితి కార్యవర్గసభ్యులు కటిరి సుధాకర్ సమితికి రాధాకృష్ణుల విగ్రహాన్ని బహూకరించారు. ఈకార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెద వెంకటరెడ్డి, విశిష్టఅతిధి స్థానిక శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, సమితి గౌరవాధ్యక్షుడు అంకినపల్లి గోవిందరెడ్డి, గౌరవసలహాదారులు ఎస్.వి.రమణయ్య, కె.వి.శేషారెడ్డి, ఆర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, నారశింహారెడ్డి, పెంచలరెడ్డి, సహప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవికుమార్, సమితి ప్రతినిధులు మూరంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కటారి సుధాకర్, బి.వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నివాసిత ఇళ్ళలో కొనసాగించాలంటూ నాగార్పమ్మకు పొంగళ్ళు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని కొలగాని రామయ్యసత్రం ఏరియాలో అనాదిగా నివాసాలుంటున్న వారు తమను అక్కడే కొనసాగించాలని కోరుకుంటూ అదే ప్రాంతంలో వేలసియున్న శ్రీ నాగార్పమ్మ అమ్మవారి విగ్రహంవద్ద ఆదివారం పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనాదిగా పలువురు పేదలు ఈసత్రం ఏరియాల్లో చిన్నపాటి ఇళ్ళు నిర్మించుకొని నివాసాలుంటున్నారు. కాగా ఈ సత్రం ఏరియాల్లో ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఇటీవల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. నాటినుండి వారిలో ఆందోళన,అలజడి అధికమైంది. దాంతో తాము నివాసాలుండేచోటనే కొనసాగించేలా చూడాలంటూ వారు నాగార్పమ్మ అమ్మవారిని వేడుకుంటూ పొంగళ్ళు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో సత్రం ఏరియాలో నివాసాలుంటున్న అన్ని ఇళ్ళకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కొందరు మహిళలకు పూనకం రాగా వారిని శాంతపరిచారు.



## కరటంపాడులో బ్యాంక్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో పెద్ద గ్రామాల్లో ఒకటిగా, పలు గ్రామాలకు కూడలిగా ఉన్న కరటంపాడులో ఒక బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరుతూనే ఉండగా వారికి కంఠశోషే మిగిలింది తప్ప కోరిక మాత్రం నెరవేరలేదు. మండలంలోని వాసిలిలో ఒక ఏపిజిబ్యాంక్ ఉండగా మహిమలూరు, అప్పారావుపాళెంలలో కూడా ఏర్పాటు చేశారు. ఆబ్యాంక్ అధికారులకు పలు దపాలు కరటంపాడులో బ్యాంక్ ఆవశ్యకతను వివరించి ఒక శాఖను ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, దావా పెంచలరావు, పఠాన్ సాబ్జాన్‌ఖాన్, ఉంటా దొరస్వామి తదితరులు కోరారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు అధికారులను కూడా అప్పట్లో కలిసి విన్నవించారు. కరటంపాడు గ్రామం సాతానుపల్లి, రామాపురం, శ్రీనివాసపురం మజరాలు కలిగి ఉంది. ఆరవేడు, ఆరవేడుజంగాలపల్లి, బి.చిరువెళ్ళ, బసవరాజుపాళెం, తదితర గ్రామాలకు కూడలి కేంద్రంగా ఉంది. ఒక ఉన్నత పాఠశాల, ఒక పశువైద్యకేంద్రం, ఒక సబ్‌పోస్టాఫీస్, ఐదు ప్రాథమిక పాఠశాలలు కలిగి ఉండడంతోపాటు గార్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక వైద్యశాల కూడా ఉంది. అనేక పొదుపులక్ష్మి సంఘాలున్నాయి. ఈ గ్రామంలో అధికంగా నగదు లావాదేవీలు నిర్వహించే సంస్థలు, నాయకులు, రైతులు ఉన్నారు. ఇక్కడ బ్యాంక్ ఏర్పాటు చేస్తే డిపాజిట్లు కూడా లక్ష్యం మేరకు లభించే అవకాశాలున్నాయి. అధికారులు, ఉద్యోగులు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, ఉపాధ్యాయులు తదితరులందరికీ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఆత్మకూరు మండలంలో ఉన్న కరటంపాడు, వెన్నవాడ, బి.చిరువెళ్ళ, ఆరవేడు, ఆరవేడుజంగాలపల్లి, గండ్లవేడు, బటికర్లపాడు తదితర గ్రామాలు మర్రిపాడు మండలం డి.సి.పల్లి గ్రామంలోని సిండికేట్‌బ్యాంక్ పరిధిలో ఉన్నాయి. కరటంపాడులో బ్యాంక్ ఏర్పాటు చేస్తే ఆయా గ్రామాల ఖాతాదారులు స్వంత మండలంలోని బ్యాంకు ఖాతాదారులవుతారు. ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వం అమలు చేసే బ్యాంకింగ్ అనుబంధ పథకాల లబ్ధిదారులకు కూడా కరటంపాడులో బ్యాంక్ ఏర్పాటు చేస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుంది. మరి బ్యాంకుల ఉన్నతాధికారులు ఇప్పటికైనా పరిశీలించాలని కోరుతున్నారు.

## 'గుండాల'కు 'చల్లా' నివాళులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మాజీ సర్పంచ్ గుండాల హనుమాన్‌రెడ్డి మృతిచెందగా ఆదివారం ఆయన మృతదేహానికి స్థానిక టీడీపీ నాయకుడు చల్లా రవికుమార్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసిన రవికుమార్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. హనుమాన్‌రెడ్డి కుమారుడైన నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ జి.అనిల్‌కృష్ణారెడ్డిని రవికుమార్‌రెడ్డి ఓదార్చి సానుభూతి తెలిపారు.

## వ్యాధిగ్రాస్తురాలికి సరుకులు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పెగళ్లపాడు ఎస్టీ కాలనీకి చెందిన పెరుమాళ్ల చిన్న పెంచలమ్మ గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కోట గడవడమే కష్టతరమైంది. ఈ తరుణంలో గుర్తించిన జనసేన పార్టీ నాయకులు ఆ వ్యాధిగ్రస్తురాలకి నెలకు సరిపడు నిత్యవసర సరుకులను పంపిణీ చేయటం జరిగింది. అందుకుగాను కాలనీవాసులు కుటుంబ సభ్యులు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాధవ్, ఉప ఇన్‌చార్జ్ నాగరాజు యాదవ్, మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి డబ్బుగొట్టు సునీల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాడి.. కష్టాల జోడి



**ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షాలు అరకొరగా పడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా విత్తు అంతంత మాత్రంగానే పడింది. ఈ నేపథ్యంలో పాడి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పచ్చి గడ్డి దొరకని పరిస్థితి. పశుగ్రాసం కొరతతో మూగ జీవాలు బక్క చిక్కిపోతున్నాయి. దీని ప్రభావం వల్ల పాల ఉత్పత్తి పై తీవ్రంగా పడింది. కరువు పరిస్థితులు నెలకొన్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పవచ్చు. వివరాల్లోకెళ్తే..**

- రైతులకు ప్రభుత్వం రిక్తహస్తం
- తగ్గిపోతున్న పాల ఉత్పత్తి
- పశుగ్రాస క్షేత్రాలు మాయం.. పథకాలు దూరం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వ్యవసాయం తర్వాత కీలకమైనది పాడి పరిశ్రమ.. సాగు గిట్టుబాటు కానీ పరిస్థితుల్లో 60శాతం మంది పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లాలో నాలుగైదు లక్షల మంది పాడి రైతులు ఉన్నారు. వాడి పరిశ్రమలకు సంబంధించిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా మంగళం పాడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో పాలిచ్చే పశువులు దాదాపు లక్ష పై మాటే. 75వేల పశువులు మాత్రమే పాలిస్తున్నాయి. జిల్లాలో లక్షపైగా ఉన్నట్లు చెబుతున్న 50శాతం పశువులు పాలిచ్చేవి ఉన్నాయి.

**తగ్గిన ఆదరణ :** పాడి రైతుల ప్రయోజనార్థం అమలు చేసిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా మాయమయ్యాయి. ఇప్పటికే గోకులం పథకం రద్దయింది. ఉపాధి హామీ నిధుల చెల్లింపులు ఆపేశారు. రాయితీపై అందించే పాతర గడ్డిని పక్కన పెట్టేశారు. ప్రస్తుతం భీమా పథకంలోనూ మార్పులు తెచ్చి ప్రీమియంలో కొంత భారాన్ని రైతుపై మోపారు. గతంలో పాతర గడ్డి దాన వివిధ రకాల గడ్డి విత్తనాలను రాయితీపై అందించింది. ఈ గడ్డిలో పోషకాలు ఎక్కువగా ఉండడంతో పాల ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించక పోవడంతో పాడి ఉత్పత్తిని సరిగా కాపాడుకోలేని పరిస్థితి రైతులకు దక్కింది.

**మెట్ట రైతులకు పాడే ఆధారం :** జిల్లాలోని మెట్ట రైతులకు పాడే జీవనాధారం అయింది. మెట్ట ప్రాంతాలైన అనంతసాగరం, మర్రిపాడు, ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు, వింజమూరు తదితర మండలాల్లో పాడి పరిశ్రమను ఎక్కువగా రైతులు చేస్తున్నారు. ఈ తరుణంలో ఆ పశువులకు మేతను కూడా అందించలేని పరిస్థితి నెలకొంది. కారణం వర్షాధారం లేకపోవడం. వ్యవసాయ పంటలకు సాగునీరు అందించలేని తరుణంలో పాడితో జీవనం సాగిస్తున్నారు. అలాంటి తరుణంలో వరుణుడు కరుణించకపోవడంతో మేతను కూడా అందించలేక పశువులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరిగడ్డి ధర కూడా విపరీతంగా పెరిగిపోతున్నడంతో మరో గత్యంతరం లేక అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. వాడిని నమ్ముకున్న రైతులు కూడా వీధిని పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా మండల పరిధిలోని మర్రిపాడు మండలంలో చినమాచనూరు ఖాదర్పూర్ నందవరం రామానాయుడుపల్లి బూదవాడ పెగళ్లపాడు బ్రాహ్మణపల్లి కంప సముద్రం ఇర్లపాడు సింగనపల్లి కదిరినాయుడుపల్లి మర్రిపాడు తదితర పంచాయతీల్లో ఎక్కువగా పాడి పరిశ్రమ మీదే ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్నారు. అలాంటి తరుణంలో పశువులను కాపాడేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వాటికి వ్యాధులు సోకితే నయం చేయడానికి పశు సిబ్బంది కూడా సహకరించకపోవడంతో వారి పరిస్థితి వర్ణాతీతమైంది. గ్రామాల్లోని పశువులకు తగు పశువైద్యశాలలు కూడా కరువు అవడంతో భరించలేని పరిస్థితుల్లో రైతులు కాలం గడపాల్సిన దుస్థితి నెలపొంది. అందువలన నూతన ప్రభుత్వం పాడి రైతులకు పలు పథకాలను అమలు చేసి పాల ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పశు రైతులు కోరుతున్నారు.




సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


## మర్రిపాడు, చిలకపాడులో పాలపొంగళ్ళు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు, మర్రిపాడు గ్రామాల్లో ఆదివారం పాల పొంగళ్లను ఆయా గ్రామాల గ్రామస్తులు నిర్వహించారు. మర్రిపాడు గ్రామంలో అంకాలమ్మ ఆలయం వద్ద గ్రామస్తులు పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే చిలకపాడులో పోలేరమ్మ అంకాలమ్మ ఆలయాల వద్ద మహిళలు పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించారు. గ్రామ దేవతలకు ఆ రెండు గ్రామాల ప్రజలు పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండే విధంగా దీవించమని మొక్కుకున్నారు. మహిళలు ఉపవాసాలు ఉండి ఊరేగింపుగా ఆలయాల వద్దకు చేరుకొని పొంగళ్ళు పొంగించారు. దీంతో ఆ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# కాలుష్యపు కోరల్లో.. పంటపాలెం

- మృత్యువు శకటాలుగా పామాయిల్ కర్మాగారాలు
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- లాభాలు అర్జిస్తున్న ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు.. హాస్పిటల్ పాలవుతున్న గ్రామస్తులు
- ఫ్యాక్టరీలు ఎన్ని ఉన్నా.. హాస్పిటల్ నిర్మాణం ఏది
- సిఎస్ఆర్ నిధులు ఏమవుతున్నాయి.?
- జీరో లిక్విడ్ డిశ్చార్జి అమలెక్కడ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తీవ్రమైన కాలుష్యంతో పంటపాలెం గ్రామం నిండుకు పోయింది. కృష్ణపట్నం పోర్టు బైపాస్ రోడ్డు మార్గం వెంబడి ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాలకు పంటపాలెం గ్రామపంచాయతీ కేంద్ర బిందువుగా ఉంది. పారిశ్రామిక ప్రాంతం పంటపాలెం గ్రామంగా చెప్పుకోవచ్చు. ఇటువంటి పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యం విచ్చలవిడిగా ఉంది. నిర్మూలన చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆయిల్ ఉత్పత్తి సాగిస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యాలు లక్షల్లో కూడా కాలుష్యాన్ని నిర్మూలించేందుకు కూడా ముందుకు రావడం లేదు. కాలుష్యం పెరిగి పోయి గ్రామం వంటి వ్యాధులతో అల్లాడుతుంది. ఈ నేపథ్యంలో పంటపాలెం కేంద్రంగా సుమారు 8 ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాలు ఉన్నాయి. అదేవిధంగా ప్యాకింగ్, డబ్బాలు తయారీ ఫ్యాక్టరీ కూడా ఉంది. ప్రత్యక్షంగా పరోక్షంగా వేల సంఖ్యలో కార్మికుల పనిచేస్తున్నారు. స్థానికుల కంటే స్థానికేతరులు అత్యధిక భాగం కర్మాగారాల్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాలు అంటేనే కాలుష్యం గుర్తుకొస్తుందని స్థానికులు విమర్శిస్తున్నారు. కాలుష్యాన్ని నిర్మూలించడంలో పూర్తిగా యాజమాన్యాలు విఫలమైనాయి. పగటి పూట కంటే రాత్రివేళ కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాక్టరీల్లో వరి పొట్టును ఎక్కువగా వాడుతున్నారు. రాత్రివేళ నల్లటి పదార్ధాన్ని గాల్లోకి ఫ్యాక్టరీ యాజమాన్యాలు వదులుతున్నాయి. ఆ నల్లటి దువ్వ అంతా ఇళ్లల్లో చేరుతుంది. కళ్ళల్లో పడుతుంది. ఇప్పటికే కాలుష్యం మూలంగా హాస్పిటల్ పాలై ఉన్నారు.

**హాస్పిటల్ నిర్మాణం ఏది..**

**నామమాత్రం వైద్య క్యాంపులతో సరి**

పంటపాలెం కేంద్రంగా మూడు వేల మందికి పైగా జనాభా ఉన్నారు. అత్యధిక భాగం బడుగు బలహీన వర్గాలు నివసిస్తూ ఉన్నాయి. కాలుష్యం వల్ల వ్యాధుల బారిన పడి హాస్పిటల్ పాలై అయితే చూపించుకునేందుకు డబ్బులు కూడా ఉండవు. ఈ ఫ్యాక్టరీలు మృత్యు శకటాలుగా ఉన్నాయి. ఫ్యాక్టరీలు అన్ని కలిసి హాస్పిటల్ నిర్మాణం చేయవలసి ఉండగా ఇప్పటివరకు ఆ ఊసే లేదు. సిఎస్ఆర్ నిధులు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదు. అధిక జనాభా కలిగిన ఈ పంచాయతీలో హాస్పిటల్ నిర్మాణం జరగదు. ఎందు కంటే సిఎస్ఆర్ నిధులు పక్కదారి పడుతున్నాయి. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించవలసిన ఫ్యాక్టరీ యాజమాన్యాలు గ్రామీణ ప్రాంత వైద్యం కూడా చేయడం లేదు. అప్పుడప్పుడు గ్రామంలో చిన్న చిన్న ఏర్పాటు చేసి శాంపిల్ మందులులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇంతటితో మా పని అయిపోయింది అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫ్యాక్టరీలు వైద్య సేవలకు ఏమాత్రం ఖర్చు పెట్టాయో లెక్కలు బయట పెడితే తెలుస్తుంది అసలు బాగోతం. ఉపాధి రంగాల్లో కూడా పంటపాలెం గ్రామానికి అన్యాయమే జరుగుతుంది. ఏది ఏమైనా పర్యావరణ పరిరక్షణ అనేది ఇక్కడ లేదు. చెట్లు పెంపకం కూడా పెద్దగా లేదు. కాలుష్యపు కోరల నుండి గ్రామం బయట పడే పరిస్థితి లేదు.

**లంచాల మత్తులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు**

జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లంచాల మత్తులో ఉన్నట్టుగా తెలుస్తుంది. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా అధికారులు గాలికి వదిలేశారు. ప్రతి నెల ఈ శాఖలోని కొంతమంది అధికారులకు లంచాలు వెళ్తున్నాయని తెలుస్తుంది. కొంతమంది అధికారులు నిజాయితీగా ఉంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహద పడాల్సిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పైసలు లెక్కపెట్టు కుంటూ పంటపాలెం గ్రామంలో ఉన్న కాలుష్యాన్ని పట్టించుకోవట్లేదు. ఇలాంటి విమర్శలు స్థానికులు చేస్తున్నారు. ఏరోజైనా కాలుష్యం గురించి గానీ రోగాల గురించి గానీ గ్రామంలో సభలు సమావేశాలు పెట్టిన పాపాలు పోలేదు. ఆ సందర్భం వచ్చినప్పుడు బ్యానర్ చేత పట్టుకుని అధికారులు కాలుష్యాన్ని నిర్మూలన చేస్తున్నామంటూ ప్రసంగాలు ఇచ్చి వెళ్ళిపోతుంటారు. ఇంతకన్నా దౌర్భాగ్యం దురదృష్టం ఇంకోటి లేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని పంటపాలెం గ్రామాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

**కాలుష్యం సాంద్రత తగ్గించే చర్యలు శూన్యం**

**తిన్నెల పూడి సిద్దు, అధికార పార్టీ నాయకులు**

ఆయిల్ ఉత్పత్తి కర్మా గారాలు వల్ల కాలుష్యం ఎక్కువగా ఉంది. కాలుష్యం యొక్క సాంద్రతను తగ్గించే చర్యలు తీసుకోవడం లేదు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు సూచనలు ఇక్కడ అమలు కావడం లేదు. ముఖ్యంగా గ్రీన్ బెల్టులేదు. పర్యావరణం దెబ్బతిని పోయింది. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ చేయడం లేదు.

